ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609, Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
మంగళవారం 29 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 42 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రేవంత్‌రెడ్డితో కొత్త సిఎస్ మర్యాదపూర్వక భేటి



# రైతుబంధు దోపిడీకే ధరణి తెచ్చారు

పేదలను ఆ పోర్టల్ ఎన్నో కష్టాల్లోకి నెట్టింది
భూ భారతితో ధరణి మోసాలకు చెక్
నాలుగేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి



**అశ్వారావుపేట, ఎల్కతుర్తి, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో లక్షల ఎకరాలు కబ్జా అయ్యాయని.. ఆ పోర్టల్ పేదలకు ఎన్నో కష్టాలు తెచ్చిందని, రైతుబంధు నిధులను దోచుకునేందుకే ధరణిని తెచ్చారని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివారెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో భూములు లేకున్నా ఒక్కొక్కరు 20-30 ఎకరాలకు పట్టా పుస్తకాలు సృష్టించుకొని రైతుబంధును కాజేసేందుకు ధరణి ఉపయోగించుకున్నారని విమర్శించారు. ధరణితో తలెత్తిన సమస్యలకు చెక్‌పెట్టి రైతుల భూ రికార్డులకు, భూములకు రక్షణ కల్పిచేందుకు 'భూ భారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సన్న బియ్యం పథకానికి వచ్చిన మంచి పేరు భూభారతి చట్టానికి కూడా వస్తుందని చెప్పారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామని పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేటలో, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో సోమవారం

# నోరుందని అడ్డగోలుగా మాట్లాడొద్దు

-తెలంగాణను అప్పులపాలు చేసింది మీరే..
-మీ పాలనలోనే కాళేశ్వరం.. కూలేశ్వరమైంది
-కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ ధ్వజం
-సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేదా ?
-అది నోరా... మోరీనా: మంత్రి కోమటిరెడ్డి
-మా పథకాలను చూసి దుఃఖం వస్తోందా?
-కేసీఆర్‌పై పొంగులేటి వ్యంగాస్త్రాలు
-వంద మంది కేసీఆర్‌లున్నా రాష్ట్రం వచ్చేది కాదు: పొన్నం

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**
"కేసీఆర్.. నోరుందని అడ్డగోలుగా మాట్లాడొద్దు.. పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాళా తీయించారు. నీటిపారుదల ప్రాజెక్టులన్నీ సర్వనాశనం చేశారు. ఈ రాష్ట్రాన్ని, ప్రజల్ని తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులతో మీరు కట్టిన కాళేశ్వరం... మీ హయాంలోనే కూలేశ్వరమైంది. అవినీతి, కమీషన్ల కక్కుర్తి, అసమర్థతే కాళేశ్వరం కూలడానికి కారణమనడంలో సందేహం లేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. పెద్దపెద్ద మాటలు మాట్లాడటం విడ్డూరం" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.1.81లక్షల కోట్లను నీటిపారుదలపై ఖర్చు చేసి ఒక్క ఎకరాకూ నీరివ్వలేదని దుయ్యబట్టారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నీటి కేటాయింపులుంటే.. విభజన తర్వాత తెలంగాణకు 299 టీఎంసీలు చాలంటూ సంతకం చేసింది కేసీఆరేనని దుయ్యబట్టారు.



# 71 మందికి పద్మ పురస్కారాల అందజేత

**నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్.. బాలయ్యకు పద్మభూషణ్**
**రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రదానం**
**పురస్కారాలు అందుకున్న నలుగురు తెలుగువారు**
**మాడుగుల నాగఫణిశర్మ, అప్పారావుకు పద్మశ్రీ**
**రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం.**
**పురస్కారాలు అందుకున్న నలుగురు తెలుగువారు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**
పద్మ పురస్కారాల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో కనులవిందుగా జరిగింది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 139 మందికి పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. వారిలో 71 మందికి సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాలను ప్రదానం చేశారు. మిగిలిన వారికి త్వరలోనే అందజేయనున్నారు. ప్రముఖ వైద్యుడు దువ్వూరు నాగేశ్వర్‌రెడ్డి పద్మవిభూషణ్, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాలను అందుకోగా.. సహస్రావ?ధాని మాడుగుల నాగఫణిశర్మ, కళారంగంలో మిరియాల అప్పారావు పద్మశ్రీ పురస్కారాలను స్వీకరించారు. మొత్తం ఏడుగురు తెలుగువారికి ఈ ఏడాది పద్మ పురస్కారాలు లభించగా వారిలో తొలివిడత నలుగురు అవార్డులను అందుకున్నారు. ఐదు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్న ప్రముఖ సినీనటుడు,



# అది విస్కీ బాటిళ్ల మీటింగ్!


అందుకే మహిళలు ఎక్కువగా రాలేదు
బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ ధ్వజం




**హైదరాబాద్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**
"బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయింది. అది విస్కీ బాటిళ్ల మీటింగ్. ఆ సభలో జనం కంటే విస్కీ బాటిళ్లే ఎక్కువగా కనిపించాయి. అందుకే ఆ సభకు మహిళలు పెద్దగా రాలేదు" అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. తెలంగాణకు మొదటి.. చివరి విలన్ కేసీఆరేనని స్పష్టం చేశారు.

# కర్రెగుట్టల్లో కూంబింగ్

మావోయిస్టుల కోసం ఆగని వేట
మందుపాతరల తొలగింపు అతిపెద్ద సవాల్
మూడు బేస్ క్యాంపుల ఏర్పాటుకు సన్నహాలు
సామాజిక సమస్యగా పేర్కొన్న సీఎం రేవంత్
శాంతిచర్చలపై నోరు మెదపని కేంద్ర ప్రభుత్వం



## సింధు జలాల నిల్వకు భారత్ రెండు ప్రాజెక్టులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**
సింధు నదీ జలాలను నిల్వ చేసుకునేందుకుగాను రెండు ప్రాజెక్టులను భారత్ నిర్మిస్తోందని సింధు నదీ జల వ్యవహారాల మాజీ కమిషనర్, సింధు జలాల ఒప్పందానికి పదేళ్లు టెక్నికల్ కన్సల్టెంట్‌గా పని చేసిన ఏకే బజాజ్ తెలిపారు. సింధూ జలాల ఒప్పందంపై రెండేళ్ల క్రితమే తిరిగి చర్చలు జరపడానికి ప్రభుత్వం

## ఇక నేవీలోనూ రాఫెల్ సత్తా

**త్వరలోనే భారత్‌కు 26 రాఫెల్ మెరైన్ జెట్‌లు**
**వాటిలో 22 సింగిల్ సీటర్లు.. 4 ట్విన్ సీటర్లు**
**రూ.63 వేల కోట్లతో ఫ్రాన్స్‌తో భారీ ఒప్పందం**



## లిఫ్ట్‌లో దారుణ హత్య..



# వాడవాడలా మేడే ఉత్సవాలు...

### సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలి : మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని కార్మికవాడల్లో ఘనంగా నిర్వహించాలని సిపిఐ(ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఐ(ఎం) పార్టీ ఆఫీసులో గొర్రెముచ్చు నాగేశ్వరావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ ఈ పెట్టుబడిదారీ సమాజంలో కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక, వేతనాలు సరిపోక, తాము చేస్తున్న ఉద్యోగానికి, ఉపాధికి భద్రత లేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని ఆదుకొని కార్మిక హక్కులను, చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోగా ఉన్న చట్టాలకు తూట్లు పొడిచి కార్మిక వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అమలు చేస్తున్నాయని విమర్శించారు. మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మికులపై ముప్పేట దాడి చేస్తున్నారని, భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ చెప్పిన విధంగా ప్రపంచకార్మికులారా ఐక్యం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో మే డే స్ఫూర్తితో కార్మికులంతా మే ఒకటో తారీఖున కార్మిక జెండాలను ఎగరవేయాలని కోరారు. ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్పొరేషన్ డివిజన్లలో కార్మిక జెండాలు రెపరెపలాడే విధంగా కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, తిప్పర్తి నరసింహారావు, వంగూరి రమ, దంతాల నరసింహారావు, జట్ల ఆనందరావు, అమరబోయిన అంజని,



చారు ప్రసాద్, మంగమ్మ, నాగమణి, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం - రైతుల చుట్టం...

### ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
### రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు..
### సత్తుపల్లిలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతుల చుట్టంగా మారనుందని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.

సోమవారం సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్ లోగల రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిఖమ్మం ఎంపీ మాట్లాడుతూలి గతంలో పదేళ్లు పాలించిన సర్కార్ ధరణి చట్టం పేరిట రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. సర్వే నెంబర్ ఉన్న భూమి పత్రాలలో లేక రైతులు చాలా అవస్థలు పడ్డారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రత్యేక శ్రద్ధతో ఏడాది పాటు శాస్త్రీయంగా రైతుల పక్షాన సానుకూల అంశాలు జోడించి ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు.

గతంలో అన్ని ప్రాంతాల రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడున్న ప్రభుత్వం అవన్నీ సరిచేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి భూ కమతానికి ప్రత్యేక నెంబర్ కేటాయిస్తూ భూధార్ కార్డును ఆధార్ కార్డ్ మాదిరిగా పొందాలని సూచించారు. పాసుబుక్కులలో తప్పిదాలను సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని భావించి భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని, ఇందులో భాగంగా జి.పి.ఎస్ సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు.

వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు.





భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యూటేషన్ దరఖాస్తులను 30 రోజులలోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు.

కార్యక్రమంలో లిసత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ,లి గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రివర్యులు, నిపుణులు, రైతులు, మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు.

భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని అన్నారు.

భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని అన్నారు. ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, పిఏసిఎస్ చైర్మన్ చలిగొండ్ల కిష్టయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి...

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వంచే మెరుగైన నష్టపరిహారం....
### నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

చింతకాని మండలంలోని కోదుమూరు, వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు, రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.

ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని, అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్లు వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు. కోదుమూరు, వందనం గ్రామాల రైతులు అత్యధిక నష్టపోయి ఉన్నామన్నారు. భూమిలో ఉన్న పైపులు, కట్టడాలు, ఇప్పుడు ఉన్న పంటలు సుబాబులు జామాయిలు చెట్లలను సర్వే చేసి మాకు అవార్డు కాపీ పాస్ చేసిన తర్వాత మేము కూడా సహకరిస్తామని రైతులు తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో గ్రామాలకు ప్రత్యేకమైన సర్వీస్ రోడ్ ముంజూరుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. హైవే తో మిగులు భూములకు సర్వీస్ రోడ్ వలన మంచి డిమాండ్ పెరుగుతుందని స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు, నేషనల్ హైవే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు2

## మా ఎమ్మెల్యేను విమర్శించితే సహించేది లేదు...

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 /తల్లాడ (అక్షరంన్యూస్)

మా ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి తాత మధుకు లేదని, ఇదేవిధంగా కారు కూతలుకూస్తే తగిన బుద్ధి చెప్తామని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ హెచ్చరించారు. సోమవారం తల్లాడ మండల కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నాయకులు మాట్లాడుతూ, బిడ్డ కనక పోతే అల్లుడు మీద పడి ఏడ్చిందన్న సామెత గా, బహిరంగ సభకు ప్రజలు రాకపోతే సత్తుపల్లి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు, గులాబీ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని, ఆ విషయాన్ని అర్థం చేసుకోలేక నిందలు వేయడం సరికాదని హితోపలికారు, ఇదేవిధంగా ప్రవర్తిస్తే, ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్,

## వెంకటాచారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శ..

### గంటల వెంకట నరసమ్మ కి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన నివాళి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల వెంకటాచారి మాతృమూర్తి గంటల వెంకట నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామంజవరం మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి, మల్లారం గ్రామం ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవరెడ్డి గంటల వెంకటేష్ చారి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పులి కనకదుర్గయ్యకు నివాళులర్పించిన జర్నలిస్టులు, నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28/ తల్లాడ (అక్షరంన్యూస్)

వైరా ప్రజాపక్షం రిపోర్టర్, తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన పులి కృష్ణార్జునరావు తండ్రి కనకదర్గయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టులు ఎండి బహుదూర్, కొత్త వెంకటేశ్వరావు, దాసరి శ్రీనివాసరావు సోమవారం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, యుగంధర్, రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
### 6 పరీక్షా కేంద్రాల్లో 2739 మంది విద్యార్థులకు ఏర్పాట్లు..
### నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతిలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం..

నాలుగు గోడల మధ్య స్వార్ధ పూరితంగా తెచ్చిన చట్టం కాదు..
భూ భారతి రైతులకు శ్రీరామరక్ష..
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,
సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
అశ్వారావు పేటలోని శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో భూ భారతి చట్టం పై
నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు..









**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28( అక్షరంన్యూస్)**

భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని... ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్ధ పూరిత చట్టం కాదని.... రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి – 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి –2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్ధపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా
అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తున్నామని, జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి , అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు.

ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సీసీఎల్ఏ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఏ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ ,గ్రామ పరిపాలనాధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు
అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
పజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)



ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి : డిఎస్పీ చంద్రభాను

ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్సాయి గోత్తి కోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన ఆళ్లపల్లి పోలీసులు.



**భద్రాద్రి కొత్తగూడెం / ఇల్లందు / ఏప్రిల్ 28/అక్షరం న్యూస్ –**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు సోమవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూర్సాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.
దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.







**భద్రాద్రి కొత్తగూడెం / దమ్మపేట / ఎప్రిల్ 28/అక్షరం న్యూస్ –**

సోమవరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 30 న హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలి

– సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపు.
– పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 28/అక్షరం న్యూస్ –**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు బి మధు, కరుణాకర్, యాకయ్య , గోపాలరావు , కందగట్ల సురేందర్ లు పిలుపునిచ్చారు. నేడు కార్పొరేట్ , ఏరియా , రుద్రంపూర్, బంగ్లోవ్, రైటర్ బస్తి, సివిల్ సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఎసి నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు. కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఎసి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్య రమేష్ జాటోత్ కృష్ణ, అనిల్ ,రవి,గూగులోత్ సక్రాం,సంజీవ్ ,శేఖర్ ,రాజేష్, పద్మ ,భాస్కర్ ,బన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు



# రైతుబంధు దోపిడీకే ధరణి తెచ్చారు

భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక గత సర్కారులో పెండింగ్‌లోఉన్న 5,45,000 భూ సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు.ఏజెన్సీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతరులకు హక్కులు లేకుండా పోయాయని, వీటి పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసి పరిష్కార మార్గాలు కనుగొంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 మంజూరు చేస్తామని, నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని వివరించారు.. 9,50000 సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని మంత్రి ప్రకటించారు. వచ్చే నెల 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో 28మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని భూ భారతి గ్రామసభలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.. వీటిలో అనుభవాలను క్రోడీకరించుకొని జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలులోకి తీసుకొస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ప్రస్తుతం కొన్ని మాత్రమే అమలవుతున్నాయని, మిగతావి దశలవారీగా అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధికోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రమైన తెలంగాణాను రూ.8,19,000కోట్ల అప్పుల్లోకి నెట్టిందన్నారు. ఆ అప్పులు తీర్చుకుంటూనే కొత్త పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఫలితంగానే పథకాల అమలు ఆలస్యమవుతోందన్నారు. కాగా అంతకుముందు అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, అశ్వారావుపేట ప్రభుత్వాస్పత్రి ఆవరణలో 100 పడకల ఆస్పత్రికి మంత్రి శంకుస్థాపన చేశారు.

తామూ ముందుండి పోరాడామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన వారికి కనీసం కేసీఆర్ వద్ద మాట్లాడే సత్తా కూడా లేదని దుయ్యబట్టారు. మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి...సీఎం స్థాయి వ్యక్తులని, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు.

# నోరుందని అడ్డగోలుగా మాట్లాడొద్దు

తాము అధికారంలోకి వచ్చాక ఈ ఒప్పందాన్ని సవాల్ చేస్తూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించామని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలనే సంకల్పంతో రాష్ట్రంలో 3 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. సోనియాగాంధీయే లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేదా? కేసీఆర్ నీది నోరా... డ్రైనేజీ మోరీనా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. 14 మంది కుటుంబ సభ్యులతో సహా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ కాళ్లు మొక్కింది మర్చిపోయి.. కాంగ్రెస్ పార్టీనే తెలంగాణకు విలన్ అని మాట్లాడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. తాను, ఉత్తమ్, రాజగోపాల్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి తలుచుకుంటే వారంలోనే వరంగల్ కంటే నాలుగు రెట్ల పెద్ద సభను నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నేతల కడుపు మండుతోందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ మాత్రమే ఉద్యమం చేయలేదని, సకల జనులతోపాటు కాంగ్రెస్ ఎంపీలుగా

చింతమడకలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

'కేసీఆర్ సొంత గ్రామమైన చింతమడకలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామన్న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఉన్న ఇళ్లను పడగొట్టింది. ఇప్పుడు ఆ గ్రామంలో మొండిగోడలు మిగిలాయి. వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం' అని మంతి పొంగులేని శ్రీనివాసరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా శాఖారంలో మంత్రి మాట్లాడారు. తమ పాలనలో భూ సమస్యల పరిష్కారం కోసం తెచ్చిన భూ భారతి చట్టం, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు పథకం, పేదలకు రూ.10లక్షల దాకా ఆరోగ్యశ్రీ... ఇవన్నీ చూసి కేసీఆర్‌కు దుఃఖం వస్తున్నట్టుందని ఎద్దేవా చేశారు. వంద మంది కేసీఆర్‌లు వచ్చినా తెలంగాణ వచ్చేది కాదని, సోనియాగాంధీ దయాగుణం వల్లే అది సాధ్యమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

హనుమకొండ జిల్లాలోని ముల్కనూర్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి మంత్రి పొన్నం క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకు కాంగ్రెస్సే విలన్ అనే మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్టు 80శాతం పూర్తయిందని కేసీఆర్ ప్రగల్భాలు పలికారని, కనీసం 20శాతం పూర్తయిందని నిరూపించినా.. తన పదవికి రాజీనామా చేస్తానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అబద్ధాల కోరు, నియంత.. కేసీఆర్ అని దుయ్యబట్టారు.

# కర్రెగుట్టల్లో కూంబింగ్

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**

కర్రెగుట్టల్లో ఏడో రోజైన సోమవారం భద్రతా దళాల కూంబింగ్ కొనసాగింది. శనివారం సాయంత్రమే అక్కడికి చేరుకున్న భద్రతా దళాలు అణువణువు పరిశీలన చేస్తున్నాయి. పెద్ద సొరంగంతోపాటు వందకు పైగా బంకర్లు ఉన్నట్లు పోలీసు బలగాలు గుర్తించాయి. బంకర్లలో మావోయిస్టులు ఉన్నారేమో అని వేట కొనసాగిస్తూనే.. అడుగడుగున అమర్చిన మందుపాతరలు పేలే ప్రమాదం ఉందని అచీతూచి అడుగులు వేస్తున్నారు. రైస్ కుక్కర్‌లో బాంబులు అమర్చి.. భారీ విస్ఫోటనం కలిగించి, ప్రాణాలుహరించే బాంబులు అమర్చినట్టు భద్రతా దళాలు గుర్తించాయి. ఇప్పటి వరకు వందకు పైగా మైన్స్ నిర్వీర్యం చేశారు. కొన్ని మందుపాతరలు పేలాయి. బంకర్లలో తలదాచుకున్న మావోయిస్టులను బయటకు రప్పించేందుకు హెలికాప్టర్ ద్వారా భద్రతా దళాలు బాంబులు వేస్తున్నాయి. బాంబుల మోతతో కర్రెగుట్టలు దద్దరిల్లుతున్నాయి.

మూడు బేస్ క్యాంపుల ఏర్పాటు..

కర్రెగుట్టల్లో మూడు బేస్ క్యాంపులు ఏర్పాటు భద్రతా దళాలు సన్నాహాలు చేస్తున్నాయి. పామునూరు ప్రాంతంలో రెండు బేస్ క్యాంపులు, వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఉసూర్ అటవీ ప్రాంతంలో ఒక బేస్ క్యాంప్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ కొంత కాలం సీఆర్‌పీఎఫ్‌తోపాటు కోబ్రా, డీఆర్‌జీ దళాలు ఉండనున్నట్టు తెలుస్తోంది.

రాజకీయ మద్దతు కూడగడుతున్న హరగోపాల్

మావోయిస్టులపై మారణ హోమం ఆపాలని శాంతి చర్చల కమిటీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే వివిధ ప్రాంతాలను పర్యటించిన శాంతి చర్చల కమిటీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ హరగోపాల్, వివిధ రాజకీయ పార్టీల మద్దతు కూడగడుతున్నారు. శాంతి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని ఖమ్మం, నల్లగొండ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని వామపక్ష పార్టీలతోపాటు మేథావులు పాల్గొన్నారు. వరంగల్‌లో హరగోపాల్ ప్రెస్‌మీట్ పెట్టి ఆపరేషన్ కగార్ ఆపేయాలని కోరారు. సీఎం క్యాంప్ ఆఫీస్‌లో సీఎం రేవంత్ రెడ్డికి శాంతి చర్చల కమిటీ వినతి పత్రం ఇచ్చింది. మారణహోమం ఆపాలని, శాంతి చర్చలకు కేంద్రం వచ్చేలా ఒత్తిడి తేవాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు. కాగా, తమ ప్రభుత్వం సామాజిక కోణంలో ఈ అంశాన్ని చూస్తుందని సీఎం రేవంత్ అన్నారు. గతంలో నక్సల్స్‌తో చర్చలు జరిపిన అనుభవం ఉన్న సీనియర్ నేత జానారెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు.

జానారెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, హోంశాఖ మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై చర్చించారు. శాంతి చర్చల కమిటీ ముఖ్యమంత్రిని కలిసిన నేపథ్యంలో సోమవారం ఉదయం జానారెడ్డితో సీఎం భేటీ చర్చనీయాంశమైంది.

మావోయిస్టులతో చర్చలు జరపాలి : కేసీఆర్

మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం, కేసీఆర్ కోరారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆపరేషన్ కగార్ పేరుతో ప్రాణాలు తీస్తున్నారని.. అది సరైంది కాదన్నారు. బలగాలున్నాయని చంపుకొంటూ పోవడం ప్రజాస్వామ్యం అనిపించుకోదన్నారు. ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని, చర్చలకు పిలవాలని కోరారు. కాగా, ప్రజా ఆమోదం మేరకు ఆపరేషన్ కగార్‌ను ఆపాలని తీర్మానం చేసి ఢిల్లీకి పంపుతున్నట్లు కేసీఆర్ తెలిపారు.

మావోయిస్టుల వినతి.. పట్టించుకోని కేంద్రం

ఆపరేషన్ కగార్ ఆపేయాలని, శాంతికోసం తాము సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు కేంద్రాన్ని కోరుతున్నారు. కాగా, కర్రెగుట్టలను స్వాధీనం చేసుకోవడానికి భద్రతా దళాలు మరింత దూకుడుగా ముందుకు వెళ్తున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టు నేత రూపేస్ పేరుతో మరో లేఖ విడుదలైంది. శాంతి చర్చలకు సిద్ధమని, కర్రెగుట్టల్లో ఆపరేషన్ ఆపేయాలని అందులో కోరారు. అయినా ఇవేవీ పట్టించుకోకుండా కేంద్ర మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది.

# వీసా అక్రమాలపై అమెరికా కన్నెర్ర

**భారత దేశ అభ్యర్థుల బ్లాక్ లిస్టింగ్.. మిత్ర దేశాలకూ వివరాలు పంపేచాన్స్**
**విద్యార్థులు, పర్యాటక వీసాలపై డేగకన్ను**
**ఇప్పటికే 2 వేల మందికి అగ్రరాజ్యం షాక్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: వీసా అక్రమాలపై అమెరికా కన్నెర్ర చేసింది. ముఖ్యంగా భారత్‌కు చెందిన దరఖాస్తు దారులు మోసాలకు పాల్పడడంపై విచారణ జరుపుతున్న అగ్రరాజ్యం.. దీనిని మరింత వేగవంతం చేయడంతోపాటు లోతుగా కూడా విచారించనుంది. ఈ క్రమంలో విద్యార్థుల వీసాలతోపాటు పర్యాటకుల వీసాలపైనా డేగకన్ను సారించింది. అక్రమాలకు పాల్పడిన అభ్యర్థులను బ్లాక్ లిస్టులో పెట్టడంతోపాటు.. వారి వివరాలను తన మిత్ర దేశాలైన బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా సహా ఇతర దేశాలతో పంచుకోనుంది. తద్వారా ఆయా దేశాలు కూడా వీరికి వీసాలు ఇవ్వకుండా, వారిని బ్లాక్‌లిస్టులో పెట్టేలా చర్యలు తీసుకోనుంది. వీసాల విషయంలో అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించిన భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం 2 వేల మందికి గత నెలలో అప్పాయింట్‌మెంట్లను రద్దు చేసింది. ఈ క్రమంలో ట్రావెల్ ఏజెంట్లు సహా దరఖాస్తు దారులపై విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను మరింత విస్తరించింది. అమెరికా వీసా అప్పాయింట్‌మెంట్ వ్యవస్థతో ఆడుకున్న వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలి పెట్టబోమని దౌత్యకార్యాలయ అధికారి ఒకరు హెచ్చరించారు. "ఇప్పటి వరకు విద్యార్థి వీసాల విషయంలోనే అక్రమ అప్పాయింట్‌మెంట్లపై చర్యలు తీసుకుంటున్నాం. అయితే, పర్యాటక వీసాల అప్పాయింట్‌మెంట్స్‌లోనూ అక్రమాలు జరిగాయని గుర్తించాం. వాటిపై కూడా చర్యలు తీసుకోనున్నాం" అని ఆ అధికారి తెలిపారు.

ముందస్తు తేదీలతో మోసం!

కరోనా అనంతరం.. దేశవ్యాప్తంగా అన్ని కాన్సులేట్స్‌లో వీసా దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. చెన్నైలోని కాన్సులేట్‌లో పర్యాటక వీసా(బీ-1/బీ-2) అప్పాయింట్‌మెంటు కోసం ప్రస్తుతం 440 రోజుల నిరీక్షణ కొనసాగుతోంది. 2023 అక్టోబరు-2024 సెప్టెంబరు మధ్య ఢిల్లీ దౌత్య కార్యాలయం సహా చెన్నై, హైదరాబాద్, ముంబై, కోల్‌కతా కాన్సులేట్స్ 13.75 లక్షల వీసాలను మంజూరు చేశాయి. వీటిలో 9 లక్షల వీసాలు కేవలం పర్యాటకానికి సంబంధించినవే కావడం విశేషం. ఇది సరికొత్త రికార్డు నమోదు చేసింది.

ఎ.యిజూస్త్రకాగా.. డిమాండ్‌కు తగిన విధంగా వీసాలను మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడడంతో దీనిని అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న వీసా ఏజెంట్లు.. ఒక్కొక్కరి నుంచి రూ.60 వేల చొప్పున వసూలు చేసి ముందస్తు తేదీలతో కూడిన దరఖాస్తులతో అభ్యర్థులను మోసం చేశారు.

ఈ పిల్లల పరిస్థితేంటి?

మరోవైపు, అమెరికాలోని హెచ్-1బీ వీసా దారుల పిల్లలకు పెద్దకష్టమే వస్తోంది. హెచ్-1బీ వీసాలపై అగ్రరాజ్యంలో నివసిస్తున్నవారి పిల్లలకు 21 ఏళ్ల వయసు వస్తే.. వారిని మేజర్లుగా గుర్తిస్తారు. దీంతో ఇప్పటి వరకు తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్నవారికి ఇచ్చిన 'హెచ్-4' వీసాలు చెల్లుబాటు కావు. ఈ నేపథ్యంలో వారు కొత్త చట్టపరమైన అవకాశాలను వెతుక్కోవడమో.. లేక దేశం విడిచి వెళ్లడమో చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే.. 21 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత కూడా రెండేళ్ల వరకు వారు అమెరికాలో ఉండేందుకు అవకాశం ఉందని, కానీ రూల్స్ మారుతుండటంతో అనిశ్చితి నెలకొందని అన్నారు.

ట్రంప్‌పై అమెరికా వర్సిటీల నిరసనాస్త్రం

విద్యా రంగం స్వేచ్ఛ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని యూనివర్సిటీలు ఏకం అవుతున్నాయి. ట్రంప్ ప్రభుత్వం నుంచి ఫెడరల్ పరిశోధన నిధుల నిలిపివేతకు గురైన హార్వర్డ్ యూనివర్సిటీకి బాసటగా నిలిచాయి. 2.2 బిలియన్ డాలర్ల నిధులను స్తంభింపజేయడానికి వ్యతిరేకంగా హార్వర్డ్ వర్సిటీ ఇప్పటికే ట్రంప్ సర్కార్‌పై దావా వేసిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వ విధానాలను విమర్శించిన లేదా వ్యతిరేకించిన యూనివర్సిటీలే టార్గెట్‌గా ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నారని, రాజకీయ జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వర్సిటీల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. హార్వర్డ్ వేసిన దావా యూనివర్సిటీల్లో కదలిక తెచ్చింది. ట్రంప్ సర్కార్ ఎన్నడూలేని విధంగా పాల్పడుతున్న 'ప్రభుత్వ అతిక్రమణ'ను ఖండిస్తూ 150కి పైగా యూనివర్సిటీ ప్రెసిడెంట్లు తమ సంతకాలతో ఒక సంయుక్త లేఖను విడుదల చేశారు. ట్రంప్ నుంచి విద్యా రంగ స్వేచ్ఛ, సంస్థాగత స్వయంప్రతిపత్తిని ఉమ్మడిగా కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఫెడరల్ ఫండింగ్ ద్వారా యూనివర్సిటీల పాలసీలను ప్రభావితం చేయాలని ప్రభుత్వం యత్నిస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి పునాది అయిన లిబరల్ ఎడ్యుకేషన్ సూత్రాలకు ప్రత్యక్ష బెదిరింపు అని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణాత్మకమైన సంస్కరణకు యూనివర్సిటీలు సిద్ధంగానే ఉన్నాయని, అయితే రాజకీయ అజెండాకు అనుగుణంగా బలవంతం చేయకూడదని లేఖ స్పష్టం చేసింది. ఈ విధమైన వైఖరి విద్యాసంస్థల ప్రధాన విలువలను దెబ్బతీస్తాయని పేర్కొంది.



# 71 మందికి పద్మ పురస్కారాల అందజేత

రాజకీయనాయకుడిగా బాలకృష్ణను ప్రశంసాపత్రంలో పేర్కొనగా.. డి.నాగేశ్వర్‌రెడ్డిని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు అని, వైద్య పరిశోధనలో అనేక విజయాలు సాధించిన వైద్యుడు అని కొనియాడారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, పౌర విమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నందమూరి కుటుంబ సభ్యులు, పలువురు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులతో అశోకా హాలు కళకళలాడింది. బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరిస్తుండగా ఆయన సతీమణి వసుంధర, సోదరి నారా భువనేశ్వరి, ఏపీ మంత్రి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, ఎంపీ భరత్, ఆయన సతీమణి తిలకించారు. పురస్కారాలు అందుకున్న వారిలో సినీనటులు శేఖర్ కపూర్, అజిత్ కుమార్ ఉన్నారు. సుజుకి కంపెనీ అధినేత ఒసాము సుజుకి, ప్రముఖ గాయకుడు పంకజ్ ఉదాస్, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం సుశీల్‌కుమార్ మోదీ, ప్రముఖ మలయాళీ రచయిత వాసుదేవన్ నాయర్ దివంగతులైనందువల్ల వారి కుటుంబ సభ్యులు పురస్కారాలను స్వీకరించారు.

# అది విస్కీ బాటిళ్ల మీటింగ్!

బీఆర్ఎస్ పదేళ్ల పాలన, కాంగ్రెస్ ప్రభుత్వ 15 నెలల పాలనపైన చర్చకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని పట్టుకుని నకిలీ గాంధీలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "దొంగ పాస్ పోర్టుల బ్రోకరైన కేసీఆర్‌కు గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదు. కాంగ్రెస్ భిక్షతో ఆయన సీఎం అయ్యారు. ఆయన కుటుంబం రూ. లక్షల కోట్లకు పడగలెత్తింది.

తిన్నింటి వాసాలు లెక్క పెట్టడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య" అని మండిపడ్డారు. బీజేపీపై నెమలి పించంతో కొట్టినట్లుగా కేసీఆర్ మాట్లాడారని, ఆ రెండు పార్టీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్‌కు ఇదే నిదర్శనమన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కలాటతో కేసీఆర్‌కు మతి భ్రమించిందని, కుటుంబంలో కొట్లాటతో వేగలేకనే రజతోత్సవ సభ పేరిట హంగామా చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిందని, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ కేసీఆర్ ను క్షమించరని వ్యాఖ్యానించారు. కాగా, పార్టీలో ఉన్నవాళ్లు కూడా వెళ్లిపోతారన్న భయంతోనే కేసీఆర్ వరంగల్‌లో మీటింగ్ పెట్టారని, అది డ్యామేజ్ కంట్రోల్ మీటింగ్ అని సీనియర్ నేత వి.హన్మంతరావు అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే నాంపల్లి దర్గా దగ్గర కేసీఆర్ కుటుంబం అడుక్కునే పరిస్థితి ఉండేదన్నారు.

## రేవంత్‌రెడ్డితో కొత్త సిఎస్ మర్యాదపూర్వక భేటి

హైదరాబాద్ -తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నేడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు రేవంత్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు%ా% కాగా, ప్రస్తుత సిఎస్ శాంతికుమారి ఈ నెల 30వ తేదిన పదవీ విరమణ చేయనున్నారు.. ఆమె స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం రామ కృష్ణారావును చీఫ్ సెక్రటరీగా నియమించింది.. ఆయన వచ్చే నెల ఒకటో తేదిన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు..

## సింధు జలాల నిల్వకు భారత్ రెండు ప్రాజెక్టులు

ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేసినట్టు ఎన్‌డీటీవీ ఇంటర్వ్యూలో బజాజ్ తెలిపారు. మరోవైపు సింధు నది వ్యవస్థపై రెండు కొత్త నీటి నిల్వ ప్రాజెక్టుల (పకుల్డుల్ ప్రాజెక్టు, బర్సర్ ప్రాజెక్టు) పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. పకుల్డుల్ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, బర్సర్ ప్రాజెక్టు తుది ప్రణాళిక దశలో ఉందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు సిద్ధమైతే సింధు. దాని ఉప నదుల నుంచి భారత్ అవసరానికి అనుగుణంగా నీటిని మళ్లించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

## లిఫ్ట్‌లో దారుణ హత్య..

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో దారుణం చోటుచేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హిమాయత్ నగర్ బ్రాంచ్ భవనంలో గుర్తుతెలియని వ్యక్తి హత్యకు గురయ్యాడు. హంతకులు మృతదేహాన్ని బిల్డింగ్ లిఫ్ట్ లో వదిలి పరారయ్యారు. ఉదయం బ్యాంకుకు చేరుకున్న సిబ్బంది లిఫ్ట్ లో మృతదేహం కనిపించడంతో భయాందోళనలకు లోనయ్యారు. బ్యాంకు సిబ్బంది సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు.. అత్యంత కిరాతకంగా జరిగిన ఈ హత్యకు పాత కక్షలే కారణం కావొచ్చని భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు, హంతకుడి ఆచూకీ కోసం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## శాంతి చర్చలకు పిలవండి.. మావోయిస్టుల లేఖ

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో కర్రెగుట్టలో మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని ప్రారంభించిన ఆపరేషన్ కాగర్‌ను వెంటనే ఆపాలని, వారితో శాంతి చర్చలు జరపాలని మావోయిస్టులు ప్రకటించారు. ఈ మేరకు మావోయిస్టు నాయకుడు అభయ్ పేరుతో ఒక లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో షరతులు లేకుండా చర్చలు జరపాలని పేర్కొన్నారు.

## ఇక నేవీలోనూ రాఫెల్ సత్తా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో మన నౌకాదళ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. వాయుసేనకే పరిమితమైన రాఫెల్ యుద్ధ విమానాలు త్వరలోనే భారత నేవీకి కూడా అందనున్నాయి. నౌకాదళం కోసం 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలు కొనుగోలు చేసేందుకు ఫ్రాన్స్‌తో భారత్ భారీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు రూ.63వేల కోట్ల రూపాయల విలువైన మెగా డీల్‌పై ఇరుదేశాలు సోమవారం సంతకాలు చేశాయి. ఇది ఇరు ప్రభుత్వాల మధ్య నేరుగా కుదిరిన ఒప్పందం. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె స్వామినాథన్ పాల్గొన్నారు. స్వదేశీ విమానవాహక యుద్ధ నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో రాఫెల్ జెట్లను మోహరించేందుకు ఫ్రాన్స్ రక్షణ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ నుంచి భారత్ ఈ విమానాలు కొనుగోలు చేయనుంది. ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ కొనుగోలుకు ఆమోదం తెలిపిన మూడు వారాల్లోనే ఈ డీల్ కుదరడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా.. భారత నౌకాదళానికి 22 సింగిల్ సీటర్లు, నాలుగు ట్విన్ సీటర్లతో కూడిన మొత్తం 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను డసాల్ట్ ఏవియేషన్ 37 నుంచి 65 నెలల్లోగా డెలివరీ చేయాల్సి ఉంటుంది. అంటే 2031 నాటికి ఈ 26 యుద్ధవిమానాల డెలివరీలు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

# ఎండ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:**
సింగరేణి ఆర్ జి-3 ఏరియాలోని ఓసిపి-2 లో డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సమావేశంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అనంతరం ఐ ఎన్ టి సి ఆర్ జి త్రీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడారు.. వేసవి కాలంలో పని ప్రాంతంలో ఎండ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వడదెబ్బ నుంచి మిమ్మల్ని మీరు పూర్తిగా సురక్షితంగా కాపాడుకోవడానికి శరీరం ఎక్కువగా అలసిపోకుండా చూసుకోవాలనీ అన్నారు.అలగే ఇంటి నుంచి బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ లేదా లస్సీని తెచ్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా తల, చెవులను కప్పే విధంగా టవల్ కట్టుకోవాలనీ, వాటర్ బాటిల్ దగ్గర పెట్టుకోవాలని,. ఈ నీళ్లలో కాస్త కంపెనీ ఇచ్చే గ్లూకోస్ పౌడర్ కలుపుకోవాలి, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్, ప్రాజెక్ట్ ఆఫీస్ వెంకటరమణ,మైన్ మేనేజర్ రామారావు, సంక్షేమ అధికారి మురళీ,ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల సంక్షేమానికి పోరాడేది ఐఎన్టియుసి మాత్రమే

**-వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:**
ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2 లో ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, మహిళా పిట్ సెక్రెటరీలు తిలక్ ప్రియా, రంజాబి ల ఆధ్వర్యంలోమహిళా కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి హాజరయ్యారు. మహిళా కార్మికులతో మైన్ లో ఉన్న సమస్యలు, పని ప్రదేశంలో వారి భద్రతకు సంబంధించినటువంటి విషయాల పై చర్చించారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, యూనియన్ సెక్రటరీ జనరల్ , మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో మహిళా కార్మికుల సంక్షేమం పెద్దపీట వేసేది ఐఎన్టిసి మాత్రమేనని, మహిళా కార్మికులు పని చేసుకోవడానికి అన్ని రకాలుగా వసతులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. అలాగే ఏదైనా సమస్య ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే యజమాన్యంతో మాట్లాడి పరిష్కరించి అన్ని రకాలుగా అండగా నిలబడతామని తెలిపారు. సమావేశంలో మహిళ కార్మికులు చెప్పిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన యజమాన్యంతో మాట్లాడి తొందరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ మహిళా పిట్ సెక్రెటరీ తిలక్ ప్రియా రంజాబి, చందన, అనూష,రజిత,జ్యోతి ఇతర మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మేజిక్ రాజాకు అరుదైన గౌరవం

**-పల్నాడులో సన్మానం**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
'గోదావరిఖనికి చెందిన ప్రముఖపి' కళాకారుడు మేజిక్ రాజాకు ఆంధ్రప్రదేశ్ లో అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఆదివారం జరిగిన పల్నాడు మేజిక్ ఫెస్టివల్ -2025 కు రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించి తన సమయస్ఫూర్తి, ఛలోక్తులతో కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించి సభికుల అభినందనలందుకున్నారు. అలాగే కరీంనగర్ కు చెందిన మెజీషియన్ నరేన్ లెక్చర్ కమ్ డెమానిస్ట్రేషన్.. సీనియర్ల ప్రశంసలందుకుంది. కాగా రాజా, నరేన్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యతిరాజ్ ను అతిథులు, నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఫోటోతో కూడిన జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అసోసియేషన్ వ్యవస్థాపకులు జేవిఆర్, అధ్యక్షులు వై.బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, కోశాధికారి పి.నాగేంద్ర ప్రసాద్, సీనియర్ మెజీషియన్లు డాక్టర్ బోస్, డాక్టర్ ఎస్. మనోహర్ రావు, డాక్టర్ ఆర్యల్, ఆలీ, ప్రదీప్ రంగ్రేజ్, రఘు బాబు, సామల వేణు, శ్యామ్, క్రాంతికార్, కేబీ విరాట్ వాలా, గౌస్, కే.విజయ్ కుమార్, టైగర్ మహ్మద్, ఎన్ఆర్ కరెంట్, మధుబాలతో పాటు ఖని కళాకారులు మేజిక్ హరి, చంద్రపాల్, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు మూడు వందల మంది ఇంద్రజాలికులు పాల్గొన్నారు. కాగా మేజిక్ రాజాకు ఈ అరుదైన గౌరవం దక్కడంపట్ల స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ మరో కుంభమేళా

**- తెలంగాణ ప్రజలంతా తొలి సిఎం కేసీఆర్ వైపే - సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు**

**- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నాం న్నారు..

ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు,మెతుకు దేవరాజు, నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 28 అక్షరం ప్రతినిధి**
కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి చందానగర్ శ్రీదేవి థియేటర్ నుండి పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు, కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్సుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.





# మే 1నుండి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరం 2025 ప్రారంభం..

**వేసవి శిబిరంలో లేర్నింగ్ గ్యాప్ లేకుండా,విద్యార్థుల్లో సృజనత్మాకతను పెంపొందించాలి:డి ఈ ఓ మాదవి**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశానుసరం పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరం 2025 ను మే 1నుండి జూన్ 10 వరకు నిర్వహించనున్నారు. దీని కోసం వాలంటరీస్ లను ఆ పాఠశాల పరిధిలోని గ్రామములో డిగ్రీ చదువు కున్న అభ్యర్థుల ను ఎంపిక చేసుకొని వారికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టీ పి సి లో సోమవారము నాడు రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య అధ్యక్షతన శిక్షణను ఇచ్చారు.ఈ శిక్షణ లో రామగుండము మండలంతో పాటు అంతర్గం, పాలకుర్తి మండలాల వాలంటరీలు పాల్గొన్నారు, సుమారు 90మంది వాలంటరీలకు జిల్లా రిసోర్స్ పర్సన్లు రవి, సంపత్ రెడ్డి లు ఒక రోజు శిక్షణను అందించారు.ఈ శిక్షణకు జిల్లా విద్యాధికారి డి. మాదవి పాల్గొన్నారు, ఆమె మాట్లాతు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల లోని సామర్థ్యలను,లేర్నింగ్ గ్యాప్స్ లేకుండా ఈ వేసవి శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని అన్నారు.రోజు ఉదయం 8గంటల నుండి 10:30 వరకు వాలంటరీలు ఆటలు, డ్రాయింగ్, తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు బోదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంతర్గం మండల విద్యాధికారి యాకంబరం, పాలకుర్తి మండల విద్యాధికారి విమల,మూడు మండలాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగీత,కమలాకర్ రావు, గాయత్రిదేవి,గోపి, బుమయ్య,మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రామ్ కుమార్,వెంకట్,శ్రీను,సతీష్, శ్రీలత,గౌస్,జ్యోతి,వాణిశ్రీ లు పాల్గొన్నారు.




# ఐఓసీఎల్ డిపో వద్ద మే డే కరపత్రాలు పంపిణీ చేసిన సీఐటయూ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కుందనపల్లి సమీపంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిపో వద్ద సోమవారం సిఐటియు నాయకులు మేడే కరపత్రాలు పంపిణీ చేశారు. డిపోలో పనిచేసే కార్మికులందరికీ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ 8 గ పని దినం సాధించి పెట్టని మహత్తర చికాగో పోరాటం 139 సంవత్సరాలు కావస్తున్న నిరంతరం కార్మికులకు పోరాట స్ఫూర్తినిచ్చే రోజు అన్నారు. కార్మిక హక్కుల దీక్ష దినం మే డే లో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణ కోసం మే 20 న అన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సమ్మె లో పాల్గొనాలని కోరారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ తట్టుకోలేకే
# కాంగ్రెస్ మంత్రుల విమర్శలు

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
### కాంగ్రెస్ మంత్రులపై మండిపాటు

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 28 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి తెలంగాణకు విలన్ పాత్రనే పోషిస్తున్నది అని మాజీ మంత్రి కొప్పుల అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ను చూస్తుంటే ఉత్త కుండకు ఊపులెక్కువ అన్నట్లు ఉందని ఎల్కతుర్తి కెసిఆర్ సభపై కాంగ్రెస్ పార్టీ మంత్రులు చేసిన విమర్శల పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు వరంగల్ ఎల్కతుర్తి లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ చూసి తట్టుకోలేని మంత్రులు పనికట్టుకుని విమర్శించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి తెలంగాణకు విలన్ పాత్రనే పోషిస్తున్నదని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని మాట్లాడుతున్నారని సోనియా గాంధీ ఇవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయని ఎన్ని ఉద్యమాలు ఎన్ని త్యాగాలు ఎంత మంది బలిదానాలు ఎంత మంది శవాలపై నడిచి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందనన్నారు ఆ పరిస్థితిలో ఎవరైనా తల ఒగ్గి తెలంగాణ రాష్ట్ర ఇవ్వాలని పరిస్థితి ఆ పరిస్థితిని తీసుకు వచ్చింది కెసిఆర్ కాదా అని కాంగ్రెస్ మంత్రులు చెప్పాలి అని అన్నారు ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను సోనియా గాంధీ జేబులో నుండి తీసి ఇచ్చినట్టుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు తెలంగాణ రాక పోతే అసలు మీరెక్కడ సిఎం ఎక్కడ అని విమర్శించారు నిన్న మీటింగ్ కు ప్రజల వెల్లువ కు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం పై వచ్చిన వ్యతిరేకతే అని అన్నారు 25 సంవత్సరాల రజతోత్సవ సభ లక్షలాదిగా ప్రజలు తరలివడాన్ని చూసి మతి తప్పి కెసిఆర్ పై మంత్రులు పనికట్టుకుని విమర్శలు చేస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులు కట్టి అధికారులోకి వచ్చిందని అవే అబద్ధాలపై రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్నారాన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ను చూస్తుంటే ఉత్త కుండకు ఊపులెక్కువ అన్నట్లు ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎద్దేవా చేశారు అసలు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ఎందుకు మాట్లాడటం లేదని ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి ఓ మాట మంత్రులు ఓమాట పొంతనలేని సమాధానాలు చెబుతున్నారన్నారు బిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న పార్టీ అని తెలిపారు కెసిఆర్ కు పదవులు కొత్త కాదు కెసిఆర్ తెలంగాణ సాధన కోసం తన పదవులను రాజీనామా చేసి రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఈపీసీకి ఆపేసి ఏ మంత్రికి ఆ మంత్రి, ఎమ్మెల్యేకు ఆ ఎమ్మెల్యే టార్గెట్లు పెట్టుకొని దోచుకుంటున్నారు అన్నారు మీరు మాకు నీతులు చెప్పే అటువంటి స్థాయిలో లేరని ప్రజలు మిమ్మల్ని ఈ ప్రభుత్వానికి కనీసమైన గౌరవం లేదని రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో తిరుగులేని పరిస్థితి ఎదుర్కొంటారన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు కు బద్నాం చేసింద్రు అని నీళ్ళు ఇవ్వక పొలాలను ఎండబెడుతుండని ఇప్పటికే వందల మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు రాష్ట్రంలో పొలాలు ఎండి



పోతున్నాయని పంటలు కొనడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏ వర్గం సంతృప్తి ఉన్నదో చెప్పగలరా అని సవాల్ చేశారు మీరు చెప్పినట్లుగా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం లేదని కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు ఐదు ఆరు నెలలకు ఒక్క సారి కూడా రావడం లేదని కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క సర్పంచ్ అయిన రోడ్డు ఎక్కడా అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం లో సర్పంచ్ లకు చేసిన పనులను బిల్లులు రాక రోడ్డు ఎక్కిన ధర్నా చేసే పరిస్థితి నెలకొందని దీని గురించి మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని స్పందించారు సర్పంచ్లు కాంట్రాక్టర్లు లో బిల్లులకు కమీషన్ అడిగేది నిజం కాదా మీ చేతకాని పరిపాలను తక్కువ కాలంలోనే ప్రజలు తెలుసుకోవడానికి చీదరించుకుంటున్న పరిస్థితి ఆ కారణమే నిన్నటి వరంగల్ మీటింగ్ కు ప్రజలు ఓ వెల్లువలా తరలివచ్చారని కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు -ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 28 అక్షరం న్యూస్‌బీ**



ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మగారికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## "ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ దాసరి స్వప్న మహేష్ కి దక్కిన అరుదైన గౌరవం

### ప్రముఖ సినిమా యాక్టర్స్ బాబు మోహన్, అలీ, సాయికుమార్, రఘు బాబు లతో ఘన సన్మానం







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ ఎన్నో ఏండ్ల నుండి నిస్వార్థముగా సామాజిక, కళ సేవ రంగాలలో చేస్తున్న విశిష్ట సేవలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నాలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కళ సంస్థ అయినటువంటి కళ దర్బార్ సంస్థ స్వర్ణ ఉత్సవాలు (50 వ వార్షికోత్సవ వేడుకలు ) ఏప్రిల్ -27 ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతి హాలులో అట్టహాసంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కల్చరల్ శాఖ అధికారులు, వ్యాపార దిగ్గజలు సుధాకర్ పైప్ యజమాని, క్రేన్ వక్కపొడి యాజమాన్యం,సాఫ్ట్ వేర్ డెవలపర్స్, ప్రముఖ సినిమా యాక్టర్స్ బాబు మోహన్,శ్రీకాంత్, సాయి కుమార్, అలీ, రాజా బాబు, రాజీవ్ కనకల,మొదలైన వారు పాల్గొన్నారు. కళ దర్బార్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.పొత్తూరి రంగా రావు గారు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడి దాసరి స్వప్న మహేష్ కు ప్రముఖ సినిమా యాక్టర్స్ బాబు మోహన్, అలీ, సాయికుమార్, రాజా బాబు గారితో ఆత్మీయ సత్కారం చేసారు. వారికి దాసరి స్వప్న మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ....
# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు**
**సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం**
**జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ**
**ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పన**
**సమ్మర్ క్యాంప్ నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇస్తారని , సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్



లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

## పరామర్శ ఆర్థిక సాయం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజు ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు.అడ్రియాల గనిలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు పరామర్శించారు. ఆయనకు రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కొవ్వూరి.సురేష్, బీఆర్ ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ రావు,సందేవేన కుమార్, భోగే సతీష్,మండలి శంకర్, కెక్కేర్ల మోహన్,మెడగొండ తిరుపతి పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి -అర్జీ-3 జి.యం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరంన్యూస్:**



వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్.జీ-3 ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పేర్లను క్రీడల సమన్వయకర్త కె.నరసింహారెడ్డి, సెల్ నెంబర్ 9440560259 వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు.

## పహల్గాం బాధితులకు కొవ్వొత్తులతో నివాళి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందుగల అమరవీరుల స్థూపం ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాంలో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ కొవ్వొత్తులతో అమరులకు నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు. ఈ ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని ప్రహల్గాంలో ఉగ్రవాదులు 28 మందిని పొట్టన పెట్టుకున్నారని, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని అన్నారు. అదేవిధంగా ఉగ్రవాదులకు అడ్డగా మారిన పాకిస్తాన్ కు కూడ సహాయ నిరాకరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కదర కళాధర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, రామగిరి, కమాన్పూర్ మండలల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి, దాసరి రామస్వామి, ఆరెందల ప్రకాష్, కీర్తి లక్ష్మీనారాయణ, కొలిపాక రాంచందర్ టి భూమయ్య, తదితరలు పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.చంద్రశేఖర్ సరెండర్

### రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -28 అక్షరం న్యూస్**

రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26న పెద్దపల్లి లిజిల్లా కలెక్టర్‌లి రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల లిజిల్లా కలెక్టర్‌లి ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న లిజిల్లా కలెక్టర్‌లి సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరేండర్ చేయాలని ఆదేశించారు. లిజిల్లా కలెక్టర్‌లి ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి ఈ డే వేడుకలు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి సమీపంలోని కాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ( ఈ సి సి ఈ ) డే ను అంగన్వాడీ టీచర్ పద్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల అబివృద్ధిని ఆక్టివిటీస్ ని అబ్బ్రేవేషన్ చేసి ఆ సూచికలను అభివృద్ధి కార్డు లో స్టార్ ల రూపకంగా సూచుంచి ప్రతి ఒక్కరి పిల్లల తల్లి దండ్రుడ్రులకు తమ పిల్లల యొక్క అభివృద్ధిని వివరిస్తూ ప్రోగ్రెస్ కార్డులు అంగన్వాడీ టీచర్ పద్మ అందించారు. అంగన్వాడీ కేంద్రం చిన్నారులను ఆకర్షించేలా రక రకాల బొమ్మలు వస్తువులతో అలంకరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో యువకుడి దారుణ హత్య

## అందరూ చూస్తుండగానే కత్తితో పొడిచి చంపిన వైనం పై భార్యపై కత్తితో దాడి..! అక్రమ సంబంధమే కారణమా....?



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సోమవారం మధ్యాహ్నం దారుణం చోటుచేసుకుంది. వ్యవసాయ మార్కెట్లో అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని కత్తితో అత్యంత దారుణంగా పొడిచి చంపిన వైనం ఇది. తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఈ ఘాతుకానికి పనపడినట్లు తెలుస్తుంది. అక్కడే ఉన్న తన భార్యపై కూడా కత్తితో దాడికి పాల్పడగా, ఆమె ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అప్పన్నపేట గ్రామానికి చెందిన పొలాం కుమార్ 40 అనే యువకుడినీ ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో గొంతు కోసి ఆ తర్వాత పొడిచి దారుణంగా హత్య చేశాడు. అక్కడే ఉన్న తన భార్య పై కూడా కత్తితో దాడి చేసి హతమార్చడానికి ప్రయత్నించగా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడింది. సంతోష్ భార్య తో పొలం కుమార్ కు ఉన్న అక్రమ సంబంధమే ఈ హత్యకు దారి చేసినట్టు తెలుస్తుంది. సంతోష్ తన ప్రియురాలితో కలిసి కుమార్ ను హతమార్చాలని ప్రణాళిక రూపొంది ంచినట్ల తెలుస్తుంది. ఇందులో భాగంగానే పథకం ప్రకారం ఇద్దరు వ్యవసాయ మార్కెట్లో ఉండి కుమార్ ను అక్కడికి పిలిచినట్టు సమాచారం. అర్థం చేసుకున్న కుమార్ సంతోష్ పై దాడి దిగినట్లు తెలుస్తుంది. పోలం కుమార్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని హెచ్డిఎఫ్సి బ్యాంకులో పనిచేస్తుండగా, సంతోష్ అప్పన్నపట గ్రామంలో వ్యవసాయం పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. కాగా పొలం కుమార్ సంతోష్ లు ఇద్దరు దగ్గర బంధువులు కావడం గమనార్హం. ఈ మేరకు పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు లక్ష్మణ్ కుమార్ బుద్ధి మల్లేశులు సంఘటన స్థలాన్ని సందర్శించి, నిందితుడినీ, అదుపులోకి తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## అంచనాలకు మించి సభకు..

## పటాన్‌చెరులో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం ఖాయం..!



హైదరాబాద్ - అక్షరం న్యూస్

పటాన్‌చెరు, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ సభ సక్సెస్ కావడంతో నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు పటాన్‌చెరు నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీఆర్ఎస్ నేతలు వేసిన అంచనాలకు మించి ప్రజలు సభకు వెళ్లడంతో పటాన్‌చెరులో పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గ ముఖ్యనాయకులతో పలు మార్లు సమావేశం నిర్వహించి, బీఆర్ఎస్ సభకు నాయకులు, కార్యకర్తల తరలింపు కోసం దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని పటాన్‌చెరు, రామచంద్రపురం, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను తరలించేందుకు ముఖ్య నాయకులు కృషి చేశారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు జనాలను తరలించేందుకు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శరెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కొలను బాల్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు వెంకటేశం గౌడ్, సోమిరెడ్డితోపాటు పలువురు నియోజకవర్గంలో పర్యటించి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేశారు.

పటాన్‌చెరులో ఫలించిన హరీశ్‌రావు కృషి..పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలను తరలించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రతీ రోజు నియోజకవర్గంలో ఉన్న ముఖ్యనాయకులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శరెడ్డి బీరంగూడ కమాన్ నుంచి రుద్రారంలో ఉన్న గణేష్ మందిర్ వరకు పాదయాత్ర చేసి మందిర్‌లో ప్రత్యేక పూజలు చేసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. రుద్రారంలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతీ గ్రామంలో పార్టీ జెండాలు అవిష్కరణలు చేసి, బీఆర్ఎస్ అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పండగలా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పటాన్‌చెరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యకర్తలను చైతన్యం చేశారు. దీంతో నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు అనుకున్న దాని కంటే అధికంగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఎక్కడ చూసినా గులాబీ జెండాలు .:ాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు అంతగా వెళ్లకపోవచ్చని ప్రతీ ఒక్కరు అంచన వేశారు. రాజకీయ విశ్లేషకుల అంచనాలకు మించి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిపోవడంతో జోరుగా చర్చ జరుగుతుంది. పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్‌రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి అయిపోయింది.. అనుకోనే సమయంలో పార్టీ అధినేత కేసీఆర్ వరంగల్ సమీపంలో ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించడం, సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివెళ్లడం జరిగింది. ఆదివారం పటాన్‌చెరులో ఎక్కడ చూసినా గులాబీ జెండాలు కనిపించాయి. నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలిపోవడంతో పార్టీకి పూర్వవైభవం వచ్చిందని నాయకులు, కార్యకర్తలు సంతోషంతో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థులు, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గట్టిపోటి ఇవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఒక్కరు పట్టుదలతో పని చేయడంతో బీఆర్ఎస్ సభకు భారీ సంఖ్యలో ప్రజలను తరలించారు. కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నరు : వెన్నవరం ఆదర్శరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీకి రాని ప్రజలు బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభకు హాజరు కావడం జరిగింది. రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రావడం జరిగింది.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 28:

కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సం ఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గ్రామా నికి చెందిన చిలువేరు వెంకటయ్య- ఎల్లమ్మ దంపతుల కూతురు ప్రేమలత(25), అదే గ్రామానికి చెందిన కాగితోజు రాజు నాలుగు సంవత్సరాల క్రితం కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. భార్య, భర్తల మధ్య తరచు గొడవలు జరుగుతుం డడంతో భర్త వేదింపులు భరించ లేక ప్రేమలత ఆదివారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ప్రేమలతను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ప్రేమలత మృతితో గోవర్ధనగిరి గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో ఎస్ఐ డి.నరేష్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిం చారు. మృతురాలికి మూడు సంత్సరాల కుమార్తె జాన్విక, ఆరు నెలల బాబు ఉన్నారు. ప్రేమలత కుటుంబ సభ్యుల పిర్యాదు. మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## భారత్‌పై ఆంక్షలు..

### లక్షలాది డాలర్లు నష్టపోతున్న పాకిస్థాన్..!



పెహల్‌గామ్ దాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్‌పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే, ఆ నిర్ణయాలు బెడిసికొట్టినట్లు తెలిసింది. పాక్ నిర్ణయాలు ఆ దేశానికే తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల లక్షలాది డాలర్ల ఆదాయానికి గండి పడింది. అదెలా అంటారా..?పెహల్‌గామ్ ఘటన అనంతరం పాకిస్థానపై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్నిమూసివేసిన విషయం తెలిసిందే. ఆ ప్రభావం అంతర్జాతీయ విమాన సర్వీసులపై పడింది. ముఖ్యంగా ఢిల్లీ, ఇతర ఉత్తర ప్రాంత నగరాల నుంచి బయలుదేరే విమానాలు తాము చేరుకునే గమ్యస్థానాల దూరం పెరిగింది. విమాన ప్రయాణ సమయం, ఇంధన ఖర్చు పెరిగింది. అదే సమయంలో భారత్ విమానయాన సంస్థలతోపాటు పాక్ కూడా భారీగా నష్టపోతోంది. విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోనుంది. దాయాది దేశం ఏకంగా లక్షల డాలర్ల నష్టం చవిచూడాల్సి వస్తోంది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. మన దేశ విమానయాన రంగాన్ని దెబ్బతీయాలని తీసుకున్న ఈ నిర్ణయంతో పాక్ తన గోతిని తానే తవ్వుకున్నట్లైంది. పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.లు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు %వి%232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం దాదాపు %వి%300,000 వరకూ ఉంటుందని అంచనా. ఏది ఏమైనా భారత్‌ను దెబ్బతీయాలని తీసుకున్న ఈ నిర్ణయం పాక్‌కు తన వేలితో తన కంటినే పొడుచుకున్నట్లైంది.

## ఉగ్రదాడిపై నోటికొచ్చింది మాట్లాడొద్దు..

### పార్టీ నేతలకు కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలు



పహల్గాం ఉగ్రదాడి పై కాంగ్రెస్ పారీ కి చెందిన నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉగ్రదాడి విషయంలో నేతలు గీత దాటొద్దని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదేశించారు. పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశ ప్రతిష్టకు వ్యతిరేకంగా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. ఈ మేరకు పార్టీ నేతలు పలువురికి ఆదేశాలు జారీచేశారు. పహల్గాం దాడి దేశ ఐక్యత, సమగ్రతపై జరిగిన ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై తీసుకుంటున్న కఠిన చర్యలను కొందరు కాంగ్రెస్ నేతలు తప్పుబట్టడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్‌ను కించపరిచేందుకు కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పాకిస్థాన్ తమ మీడియాలో ప్రసారం చేసుకుంటోందని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. శత్రువుల ముందు దేశాన్ని తక్కువ చేసేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ తమ సొంత పార్టీ నేతలను నియంత్రించలేరా..? అని రవిశంకర్ ప్రసాద్ ప్రశ్నించారు. ఉగ్రదాడి తర్వాత ప్రపంచం మొత్తం భారత్‌కు మద్దతుగా నిలిచిందని, కానీ మనలో ఉన్నవారే మనకు వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. జాతీయ ఐక్యతపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న మాటలన్నీ ఉత్తివేనా..? అని ఎద్దేవా చేశారు. ఉగ్రవాదులు ప్రజలను చంపే ముందు వారి మతం గురించి అడిగి ఉండరని కర్ణాటక మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉగ్రదాడితో తనకు సంబంధం లేదని పాకిస్థాన్ చెబుతున్నా సింధూ జలాలను ఆపివేయడం సమంజసం కాదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సైఫుద్దీన్ సోజ్ ఇటీవల వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌లో తాగునీటి అవసరాలకు, వ్యవసాయానికి నీరు చాలా ముఖ్యమని, సింధూ జలాలను పాక్‌కు మళ్లించకపోతే పంజాబ్, జమ్మూకశ్మీర్ పూర్తిగా మునిగిపోతాయని ఆయన అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రా మొదలైన కాంగ్రెస్ నేతలు పాక్‌కు మద్దతుగా వ్యాఖ్యలు చేయడంతో దేశవ్యాప్తంగా వారిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో హైకమాండ్ నేతలను కంట్రోల్‌లో పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చింది.

## భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు.. మెగా డీల్‌పై సంతకాలు చేసిన ఇరు దేశాలు



భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట.ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.

## పాకిస్థాన్ యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రం నిషేధం.. బీబీసీకి నోటీసులు




పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పొరుగు దేశం పాకిస్థాన్‌పై భారత్ ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే వీసాలు రద్దు, సింధు జలాల ఒప్పందం నిలిపివేత, ఔషధాల ఎగుమతి, పాకిస్థాన్ నటుల సినిమాలు నిషేధం వంటి నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ దేశానికి చెందిన యూట్యూబ్ ఛానళ్లపై కూడా నిషేధం విధించింది. దాదాపు 16 యూట్యూబ్ ఛానళ్లపై వేటు వేసింది. జాతీయ భద్రతకు సంబంధించిన కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు చెందిన కొన్ని యూట్యూబ్ ఛానళ్లు.. రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన కంటెంట్ వ్యాప్తి, అలాగే భారత దేశం, భారత సైన్యం, భద్రతా సంస్థలను లక్ష్యంగా చేసుకొని తప్పుడు, తప్పుదోవ పట్టించే కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించింది. ఈ మేరకు హెూం మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు పాక్‌కు చెందిన 16 యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రం నిషేధం విధించింది. వీటిలో పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ (%బాప్త్రశీుఱఎ చానెష్త్రుతీ%)తోపాటు డాన్ న్యూస్, సమా టీవీ, ఆరీ న్యూస్, జియో న్యూస్ వంటి ప్రముఖ మీడియా సంస్థలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు ఉన్నాయి. ఆయా యూట్యూబ్‌లను యాక్సెస్ చేయగా.. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమాచారాన్ని తొలగించినట్లు ఆయా ఛానళ్లలో సందేశం కనిపిస్తోంది. ప్రముఖ వార్తా సంస్థ బీబీసీకి కూడా కేంద్రం నోటీసులు పంపింది. పాక్‌కు అనుకూలంగా వార్తలు ప్రసారం చేయడంతో నోటీసులు జారీ చేసింది.

## కాపలాకి వెళ్లిన కానిస్టేబుల్‌పై కత్తులతో దాడి చేసి.. 30 గొర్రెలను ఎత్తుకెళ్లిన దొంగలు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

గొర్రెల మందకు కాపలాదారులుగా పడుకున్న ఓ ఇద్దరి వ్యక్తులపై దోపిడి దొంగలు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో గొర్రెల మంద కాపలాదారు, కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. మరొక వ్యక్తి స్వల్ప%శీ%గా గాయపడ్డారు. గొర్రెల మంద నుండి 30 గొర్రెలను దొంగలు అపహరించారు. ఈ సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. హైదరాబాద్ శివారు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామానికి చెందిన రాసురి నవీన్ (29) కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతని తండ్రి శ్రీశైలానికి 250 గొర్రెలు ఉన్నాయి. కొంతకాలంగా శ్రీశైలం ఆరోగ్యం బాగోలేకపోవడంతో చికిత్స నిమిత్తం ఎల్బీ నగర్‌లోని కామినేని ఆస్పత్రిలో చేర్పించారు. తండ్రి ఆస్పత్రిలో ఉండటంతో ఆ గొర్రెలకు కాపలాగా పడుకునేందుకు శ్రీశైలం స్థానంలో నవీన్, అతని బావమరిది శ్రీకాంత్‌తో కలిసి ఆదివారం రాత్రి వెళ్లాడు.సోమవారం తెల్లవారుజామున దాదాపు 3.30 గంటలకు 20- 25 వయసున్న 10 మంది దుండగులు బొలెరో వాహనంలో గొర్రెల మంద వద్దకు వచ్చారు. వచ్చి రాగానే నవీన్, అతని బావమరిది నుంచి సెల్‌ఫోన్లు, వాళ్ల వద్ద ఉన్న రూ.5వేలు లాక్కున్నారు. ఈ క్రమంలోనే నవీన్‌పై కత్తులతో దాడిచేసి, 30 గొర్రెలను బొలెరో వాహనంలో ఎక్కించుకుని పరారయ్యారు.తీవ్ర గాయాలైన నవీన్, శ్రీకాంత్ కలిసి గ్రామంలోకి వెళ్లి గ్రామస్తుల సహాయంతో డయల్ 100కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన నవీన్, శ్రీకాంత్‌ను కామినేని ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనలో నవీన్ కుడి కన్ను, తల, కుడి భుజం వెనుక తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాంత్ కుడి కన్ను, ఇతర భాగాల్లో గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన వ్యక్తులు హిందీలో మాట్లాడినట్లుగా నవీన్ పోలీసులకు చెప్పాడు. దీని ఆధారంగా హయత నగర్ ఇన్‌స్పెక్టర్ పి.నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా విడిపోయి దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఓఆర్ఆర్ సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# ఎస్సెస్సీ మెమోలపై మార్కులు, గ్రేడ్లు

**ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**శ్రేణుల్లేకుండా కేవలం పాస్ అని ముద్రణకు ఆమోదం**



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆల స్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.మెమోల ముద్రణ ఇలా..పదో తరగతి మెమోలపై ఇంటర్నల్స్ మార్కులు, వార్షిక పరీక్షలు మార్కులుంటాయి. మొత్తం మార్కులతో పాస్ సర్టిఫికెట్ జారీచేస్తారు. గ్రేడ్లు, మార్కులను వేర్వేరుగా ముద్రిస్తారు.సబ్జెక్టులవారీగా సాధించిన మార్కు లు, గ్రేడ్లు రెండింటిని సర్టిఫికెట్‌లో ముద్రిస్తారు.పదో తరగతిలో ఇంటర్నల్స్‌లో 20 మార్కులు కేటాయించారు. ఈ పాఠ్య కార్యక్రమాలకు కూడా గ్రేడ్లు ఇస్తారు. ఎస్సెస్సీ పాస్ సర్టిఫికెట్‌లో చూపుతారు.పదో తరగతి వార్షిక పరీక్షలను ప్రస్తుతం ఒక సబ్జెక్టులో 80 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో 28 మార్కులొస్తేనే పాసైనట్టు లెక్క. ఇంటర్నల్స్‌లో ఎన్ని మార్కులొచ్చినా వార్షిక పరీక్షల్లో 28 మార్కులు సాధించాల్సిందే. హిందీలో 16 మార్కులొస్తే పాస్ అయినట్టు.మెమోలపై ప్రథమశ్రేణి, ద్వితీయశ్రేణి, తృతీయ శ్రేణి అంటూ ఏముండదు. ఎన్ని మార్కులొచ్చినా పాస్ అనే ముద్రిస్తారు. తెలుగు భాషను కాపాడాల్సిందేరౌండ్‌టేబుల్ సమావేశంలో భాషావేత్తల డిమాండ్. ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తెలుగును ప్రథమ భాషగా బోధించాలని పలువురు విద్యావేత్తలు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలు గు భాషా పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి ఆదివారం రౌండ్ టేబుల్ సమావే శం నిర్వహించింది. వక్తలు మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో సంస్కృతాన్ని దేవనాగరి లిపిలోనే పరీక్ష రాసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషా పరిరక్షణకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తెలుగులోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ చింతకింది కాశీం, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, విద్యావేత్తలు పాల్గొన్నారు.


# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

నల్గొండ - (అక్షరంన్యూస్)



జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. యూనిట్-1 బాయిలర్‌లో ఆయిల్ ఫైర్ కావడంతో మంటలు చెలరేగాయి. అయితే మంటలను సకాలంలో అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్లాంట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే వచ్చే నెలలో (మే నెల) యూనిట్ - 1ను ప్రారంభించేందుకు అధికారులు ట్రయల్ రన్ చేస్తున్నారు.యూనిట్ - 1 బాయిలర్‌కు ఆయిల్ సప్లై చేసే పైప్ లీక్ అయ్యింది. అదే సమయంలో కింద వెల్డింగ్ పనులు చేస్తుండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ తరువాత యూనిట్ మొత్తానికి మంటలు వ్యాపించాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు దూరంగా ఉండటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ప్రమాదం నేపథ్యంలో 600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కాగా.. ట్రాయల్ రన్ చేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు సహజమే అని థర్మల్ పవన్ ప్లాంట్ అధికారులు చెబుతున్నారు. గత డిసెంబర్‌లో యూనిట్-2ను కూడా ఇప్పటికే తెలంగాణ మంత్రులు జాతికి అంకితం చేశారు. ఇప్పుడు తాజాగా వచ్చే నెలలో యూనిట్ - 1లో విద్యుత్ ఉత్పత్తిని చేసే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు విశ్లేషించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.సహజంగా ట్రయల్ రన్ నిర్వహించేటప్పుడు బాయిలర్‌కు సప్లై చేసే పైపు ద్వారా ఆయిల్ లీకేజ్ కావడం సహజమే అనేది అధికారులు మాట. కానీ ట్రయల్ రన్ నిర్వహించే క్రమంలోనే ఇలాంటి ప్రమాదాలు జరగడం పట్ల ఉన్నతాధికారులు విచారణ జరిపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రమాదం ఎందుకు జరిగింది.. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరిపి.. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాగా.. రెండు నెలల క్రితం (ఫిబ్రవరి 14న) కూడా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ఆరుగురు కార్మికులు గాయపడిన విషయం తెలిసిందే. ప్లాంట్‌లోని రెండో యూనిట్ నుంచి 800 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సమయంలో ఈఎస్‌పీ వద్ద యాష్ జామ్ అవడంతో బాయిలర్ నిలిచిపోయింది. దీంతో యాష్‌ను తొలగిస్తుండగా... వేడి బూడిద కార్మికులపై పడటంతో ప్రమాదం చోటు చేసుకుంది.

# షాహిద్ అఫ్రిది ఓ జోకర్.. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలు..!





పహల్గాం దాడిపై ఘటనపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. అతడో జోకర్ అంటూ తీవ్రంగా స్పందించారు. ఓ విలేకరి షాహిద్ అఫ్రిది చేసిన వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు ఒవైసీ సమాధానమిస్తూ.. అతనెవరు ? ఇది ఒక డ్రామా. నా ఎదుట జోకర్ల పేర్లను ఎందుకు తీసుకువస్తున్నారంటూ' వ్యాఖ్యానించారు. దేనికి పనికి రానివాళ్ల గురించి మాట్లాడడం దండగ అంటూ చురకలంటించారు. పాకిస్తాన్‌ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ 'గ్రే లిస్ట్'లో ఉంచాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏమి చేయాలో.. ఏమి చేయకూడదో నిర్ణయించుకోవాలన్నారు. పాకిస్తాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో పెట్టాలన్నది తన డిమాండ్ అని.. ఇది అవసరమన్నారు.%పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచుతోందని మండిపడ్డారు. అయితే, పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ భారత్‌పై విషం కక్కాడు. ఇస్లాం శాంతిని బోధిస్తుందని.. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వదని చెప్పాడు. పాకిస్తాన్‌పై నిందలు వేకుండా దాడి ఉగ్రదాడికి సంబంధించి సాక్ష్యాలను చూపాలని విమర్శించారు. భారత్ తనను తానే నిందించుకోవాలని.. అక్కడ పటాకులు పేలినా.. పాకిస్తాన్‌పై నిందలు వేయాల ంటూ నోటికి వచ్చినట్లుగా మాట్లాడాడు. అలాగే, భారత మీడియాపై అక్కసును వెళ్లగక్కాడు. దాడి జరిగిన గంటలోపే మీడియా బాలీవుడ్‌గా మారడం ఆశ్చర్యకర మని.. ప్రతిదీ బాలీవుడ్‌గా మార్చొద్దని.. మీడియా చెప్పే విషయాలను చూసి ఆశ్చర్యపోయానంటూ వ్యాఖ్యానించాడు. ప్రతీ టీవీ చానెల్‌లో ఎలాంటి ఆధారాలు లేకుండానే పాకిస్తాన్‌ను నిందిస్తున్నారన్నాడు. అంతటితో ఆగకుండా భారత సైన్యం గురించి సైతం అసంబద్ధమైన, నిరాధారమైన వ్యాఖ్యలు చేశాడు.

## ఉదయం నిద్ర లేవగానే ఇలా చేస్తే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది..



మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం గుండె. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను అందించడానికి గుండె పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన శరీరానికి, గుండె ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె చాలా ప్రభావితమవుతోంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు ప్రతి ఉదయం ఏం చేస్తే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

### 30 నిమిషాలు నడవండి..

చెడు ఆహారపు అలవాట్ల కారణంగా, చాలా మంది కొలెస్ట్రాల్ పెరిగే సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించుకోవడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇది కాకుండా, ప్రతి ఉదయం కనీసం 30 నిమిషాలు నడవాలి.


### ఎన్ని అడుగులు వేయాలి?

ఆరోగ్యకరమైన గుండె కోసం, రోజుకు కనీసం 10,000 అడుగులు నడవాలి. ఉదయం నడక శరీరానికి మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. రోజూ 10,000 అడుగులు నడవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ తగ్గించడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### ఈ మూడు తినకండి

ఆరోగ్యకరమైన గుండె కోసం, మీ ఆహారంలో వీటిని తీసుకోవడం మంచిది కాదు. పిండి, చక్కెర, నూనె అనే ఈ 3 వస్తువులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య పెరుగుతుంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఫైబర్ ఆహారం తీసుకోండి. తాజా పండ్లు, కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి.

## చెమట చిందించే ముందు...



ఎండల్లో ఏసీ జిమ్‌లో అయినా సరే ఎక్సర్‌సైజ్‌ల విషయంలో కాసింత తగ్గాలి. ఉష్ణోగ్రత తక్కువగా ఉండే సమయంలో వ్యాయామం చేయడం సముచితం.


జిమ్‌కి వెళ్లే ముందు... హానికర మైన యూవీ కిరణాల నుంచి రక్షణ కోసం చర్మానికి సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. ఇంట్లోనే ఉండి ఫిట్‌గా మారాలనుకుంటే... బట్టలు ఉతకడం, ఫ్లోర్ శుభ్రం చేయడం, మెట్లు ఎక్కడం, దిగడం... వంటి రోజువారీ ఇంటి పనులు చేయాలి.

- కొంతమంది జిమ్‌లోకి వెళ్లగానే నేరుగా వ్యాయామం ప్రారంభిస్తారు. కానీ ఎప్పుడైనా వ్యాయామానికి ముందు వార్మప్ మర్చిపోవద్దు. శరీరం సరిగ్గా వార్మప్ కాకపోతే, అలసటకు దారితీస్తుంది. దీనివల్ల కండరాల్లో తిమ్మిరి సమస్య కూడా వస్తుంది.
- ఫుడ్ విషయంలోనూ జాగ్రత్త వహించాలి. పోషకాలు, నీటి శాతం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. మసాలాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల జోలికి వెళ్లొద్దు.
- వేడివల్ల అలసట, వడదెబ్బ లాంటి ప్రమాదాలను ముందుగానే అర్థం చేసుకోవాలి. బలహీనత, తలనొప్పి, తలతిరగడం, ఒళ్లు పట్టేయడం, వాంతులు, గుండె మరీ ఎక్కువగా కొట్టుకోవడం, తీవ్రంగా అలసటకు సంబంధించిన సూచనలు కనిపించినట్లయితే వెంటనే వ్యాయామం ఆపేసి సేదతీరడం అవసరం.
- వేడికి శరీరంలోని సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలంలో త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి, పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. స్పీడ్ కార్డియో, భారీగా వెయిట్ లిఫ్టింగ్ లేదా అధిక సమయం వ్యాయామం చేయడం... ఈ కాలంలో చాలా డేంజర్. వీటికి బదులుగా ఈత, యోగా లేదా వాకింగ్ వంటి తక్కువ తీవ్రత ఉండే వ్యాయామాలపై దృష్టి పెట్టడమే మంచిది.
- దుస్తులు ఎంపిక కూడా ముఖ్యమే. ఎప్పటిలా బిగుతువి కాకుండా... వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు దుస్తులకే ప్రాధాన్యం ఇవ్వాలి.
- అవి చెమటను త్వరగా పీల్చుకునేలా ఉండాలి.
- విరామం లేకుండా వర్కవుట్స్ చేయడం సరికాదు. 40- 50 నిమిషాల వ్యాయామం తర్వాత తప్పకుండా ఐదు, పది నిమిషాలైనా చిన్నపాటి విరామం తీసుకోవాలి.
- వేసవికాలం వ్యాయామం చేసేటప్పుడు... వేడివల్ల విపరీతంగా చెమట బయటకు వస్తుంది. డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. అందుకే శరీరంలో నీటికొరత ఏర్పడకుండా చూసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండేందుకు తగినంత నీరు తాగాలి.
- ప్రతీ 15 నిమిషాలకు నీరు తీసుకునేలా నియమం పెట్టుకుంటే డీహైడ్రేషన్, అలసట వంటివి ఉండవు. అయితే ఒకేసారి ఎక్కువ నీటిని తీసుకోవద్దు. ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరినీరు, నిమ్మరసం, ఇతర హైడ్రేటెడ్ పానీయాలు తీసుకోవాలి.



## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!

**చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.**



అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!

అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి' అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ౌ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ౌ%' అని చెప్పాడా పిల్లవాడు.

అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.

మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న



జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం!

### ఎక్కడెక్కడి నుంచో..

వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు%ౌ% భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ %ౌ% లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.

అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.

క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.

### సీటీ ఎంఆర్ఐ...


వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.

ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.

కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ , వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.

వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.

'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!



## కల్తీ మామిడి పండ్లను ఇలా గుర్తించండి..

**సమ్మర్ అంటేనే అందరికి గుర్తొచ్చే పండు మామిడి. దీనిని పండ్లలో రారాజు అని అంటారు. ఇది తినడానికి చాలా తియ్యగా ఉంటుంది. అయితే, కొన్ని పండ్లు పుల్లగా కూడా ఉంటాయి. చాలా మంది పుల్లగా ఉన్న మామిడి కాయలతో కారం చేసుకుని తింటారు. ఈ మామిడి పండ్లను ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు అందరు ఎంతో ఇష్టంతో తింటారు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా ఈ మామిడి పండ్లు చాలా కలర్ ఫుల్‌గా కనిపిస్తున్నాయి. అయితే, బాగా కనిపించే పండ్లు అన్నీ ఆరోగ్యానికి మంచివి కావు. ఎందుకంటే, చాలా వరకు కల్తీ పండ్లను విక్రయిస్తున్నారు. కాబట్టి, ఈ సింపుల్ టిప్స్‌తో కల్తీ మామిడి పండ్లను గుర్తించండి..**



కల్తీ మామిడి పండ్లను గుర్తించడం ఎలా..

రంగును తనిఖీ చేయండి: కృత్రిమంగా పండించిన మామిడి పండ్లు కొద్దిగా మెరుస్తూ కనిపిస్తాయి. సహజంగా పండిన మామిడి పండ్ల కంటే పసుపు లేదా నారింజ రంగులో ఎక్కువగా కనిపిస్తాయి.

వాసన చూడండి: కృత్రిమంగా పండించిన మామిడికాయలు కొన్ని రసాయనాలు లేదా వేరే



వాసన కలిగి ఉంటాయి.


బరువును తనిఖీ చేయండి: కృత్రిమంగా పండించిన మామిడి పండ్లు సహజంగా పండిన వాటితో పోలిస్తే మృదువుగా లేదా మెత్తగా అనిపించవచ్చు.


మచ్చలు: మామిడి పండ్లకు రసాయనాల ఇంజెక్షన్ వల్ల మచ్చలు కనిపిస్తాయి. వాటిని తినవద్దు. సహజ మామిడి పండ్లలో మచ్చలు ఉండే అవకాశం తక్కువ.


రుచిని తనిఖీ చేయండి: నిపుణుల అభిప్రాయం ప్రకారం, కృత్రిమంగా పండించిన మామిడి పండ్లు రుచిగా లేదా వింతగా ఉండవచ్చు. మామిడి రుచి చెడుగా ఉంటే లేదా అసహ్యకరమైన రుచిని కలిగి ఉంటే, దానిని కృత్రిమంగా పండించి ఉండవచ్చు.

నీటిలో ముంచి పరీక్షించండి: మామిడి పండ్లను ఒక బకెట్ నీటిలో ఉంచండి. మామిడి పండ్లు నీటిలో మునిగిపోతే అవి సహజంగా పండినవి, అవి తేలుతుంటే కృత్రిమంగా పండించినవి.

బేకింగ్ సోడా వాడండి: నీటిలో కొంచెం బేకింగ్ సోడా వేసి, మామిడి పండ్లను ఆ మిశ్రమంలో 15-20 నిమిషాలు ఉంచండి. నానబెట్టిన తర్వాత, మీరు మామిడి పండ్లను కడిగినప్పుడు మామిడి పండ్ల







రంగు మారితే అవి రసాయనాలతో పండించి ఉండవచ్చు.

## అదృష్టం బజారు వస్తువు కాదు!

తిరుమల,ఏప్రిల్28( (అక్షరంన్యూస్)

ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను- అని భావిస్తూ నిష్క్రియాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే 'విజయ దర్శనం'గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.

## ఆపరేషన్ కగార్ ఆపాలి: ఎమ్మెల్యే నాయిని

ములుగు,ఏప్రిల్28( (అక్షరంన్యూస్)

: కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ ఆపాలని ఎంఎల్ఎ నాయిని రాజేందర్ డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కేంద్రం సోదాలు చేస్తే కోట్లాది రూపాయలు దొరుకుతాయని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం డబ్బులతో సభలు పెడుతున్నారని దుయ్యబట్టారు. వరంగల్ బిఆర్ఎస్ సభలో జయశంకర్ ఫొటో పెట్టకుండా అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధి 16 నెలల్లో చేసి చూపించామని, బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని దుయ్యబట్టారు. పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలతో వెయ్యే ఏండ్ల విధ్వంసం చేశారని మండిపడ్డారు.

## ధాన్య కొనుగోళ్లు చేపట్టండి

### కొనుగోలు కేంద్రాల్లో పేరుకుంటున్న ధాన్యం

నిజామాబాద్,ఏప్రిల్28( (అక్షరంన్యూస్)

సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్షాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటి-కై-నా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటు-లోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటు-న్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

## వాహనాలు అడ్డుకోవడం దారుణం

### అధికారుల తీరుపై మండిపడ్డ పెద్ది

హన్మకొండ,ఏప్రిల్28((అక్షరంన్యూస్)

హన్మకొండ జిల్లా అధికారులపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బిఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్న ఆర్‌టిఎ అధికారులు తీరు సిగ్గు మాలిన చర్య అని ఆయన ఆరోపించారు. నా లాంటి వాడు అక్కడ ఉంటే బట్టలు ఊడతీసి కొట్టేవాణ్ని అని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రవర్తించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తొత్తు లాగా పోలీసులు వ్యవహరించారని ఆయన మండిపడ్డారు, ప్రజలను కావాలనే భారికేట్లు- పెట్టి అడ్డుకున్నారని, నిన్న బీఆర్ఎస్ సభ వద్ద పోలీసులు అసలు డ్యూటీనే చేయలేదన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సభకు సహకరిస్తామని చెప్పి పోలీసులు మా దగ్గర డబ్బులు తీసుకున్నారని, ఒక రాజకీయ పార్టీ నుండి మొట్టమొదటిసారిగా డబ్బులు తీసుకున్న చరిత్ర పోలీసులకే దక్కుతుందని తీవ్రంగా ఆరోపించారు. పోలీసులు కుట్రపూరితంగా సభను చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

నల్లగొండ,ఏప్రిల్28( ((అక్షరంన్యూస్)

జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్

బొబ్బిలి,ఏప్రిల్28( (అక్షరంన్యూస్)వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ఛైర్మన్ మురళీ కృష్ణారావుకు వ్యతిరేకంగా వీళ్లంతా ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది.

# పన్నుల విధానంతో ధరల స్వారీ !

న్యూఢిల్లీ,ఏప్రిల్28(అక్షరంన్యూస్)

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డి కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యులు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

### వాటిని తగ్గిస్తే కొంతమేరకుమేలు

### అప్పడే సామాన్యులకు ఊరట

న్యూఢిల్లీ,ఏప్రిల్28((అక్షరంన్యూస్)

దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నట్లైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జిఎస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశు ద్ధి చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.

# మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

### రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(((అక్షరంన్యూస్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు- సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు- విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు- సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు-కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక

భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

## బెల్లంకొండ మూవీ కిష్కింధపురి




బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

## సమంత శుభం ట్రైలర్ విడుదల




హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

## ఆర్సీబీ గెలిచినా కోహ్లీపై తప్పని ట్రోల్స్.. ఎవర్రా మీరంతా..



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన సండే ఫైట్‌లో 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది ఆర్సీబీ. దీంతో 14 పాయింట్లతో పాయింట్స్ టేబుల్‌లో ఫస్ట్ ప్లేస్‌కు ఎగబాకింది. ప్లేఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచిన చూసిన ఆర్సీబీని చూసి అంతా వణుకుతున్నారు. ముఖ్యంగా ఆరెంజ్ క్యాప్ విజేత, బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని చూసి మిగిలిన జట్లు భయపడుతున్నాయి. ఇప్పటికే 443 పరుగులు కొట్టిన కింగ్.. ఇతర మ్యాచుల్లో తమను చావబాదడం ఖాయమని ప్రత్యర్థి టీమ్స్ షేక్ అవుతున్నాయి. అయితే బ్యాట్‌తో పాటు స్టన్నింగ్ ఫీల్డింగ్, అలాగే కెప్టెన్ రజత్ పాటిదార్‌కు అండగా ఉంటూ ఆర్సీబీని అంతా తానై నడిపిస్తున్న కోహ్లీ మీద విమర్శలు మాత్రం తగ్గడం లేదు. దీనికి కారణం ఏంటనేది ఇప్పుడు చూద్దాం..

### టార్గెట్ చేసి..

ఐపీఎల్-2025లో కోహ్లీ రెచ్చిపోయి బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడు 25 ప్లస్ పరుగులు చేసిన ప్రతిసారి ఆర్సీబీ నెగ్గుతూ వస్తోంది. దీన్ని బట్టే కింగ్ రాణించడం ఆ టీమ్‌కు ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవాలి. నిన్న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీ చేసి ఇన్నింగ్స్‌ను లీడ్ చేశాడు. అయితే ఇంత చేసినా అతడి స్ట్రైక్ రేట్‌పై విమర్శలు వస్తున్నాయి. డీసీతో మ్యాచ్‌లో 47 బంతుల్లో 51 పరుగులు చేశాడు విరాట్. ఇందులో 4 బౌండరీలు ఉన్నాయి. దీన్నే టార్గెట్ చేస్తున్నారు కొందరు నెటిజన్స్. కోహ్లీ భారీ షాట్లు ఆడటం

# పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా

### నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు.

లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుం టున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

### చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టు గా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి.



## అమెరికాలో కన్నప్ప ప్రచారం

**మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు**




మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

## పద్మభూషణ్ పురస్కారం అందుకున్న బాలయ్య



గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ (అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. పంచె కట్టులో 'పద్మ' అవార్డుల వేడుకకి హాజరయ్యారు బాలకృష్ణ. తండ్రి నందమూరి తారకరామారావు అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ఎదిగారు బాలయ్య. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి సాయం అందిస్తున్నారు. ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.కోలీవుడ్ హీరో అజిత్ సైతం పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. తాను పద్మ పురస్కారానికి ఎంపిక్కేన సమయంలో అజిత్ భావోద్వేగానికి గురైన సంగతి తెలిసిందే. "ఈ శుభవార్తను వినేందుకు నా తండ్రి జీవించి ఉంటే బాగుండుదనిపిస్తోంది. ఆయన ఎంతో గర్వపడేవారు" అని పేర్కొన్నారు.

# సూర్యవంశీ సంచలనం

- 35 బంతుల్లోనే శతకం బాదిన 14 ఏళ్ల చిచ్చరపిడుగు
- ఐపీఎల్లో రెండో వేగవంతమైన సెంచరీ
- గుజరాత్‌పై రాజస్థాన్ ఘన విజయం





జైపూర్, ఏప్రిల్ 28: ఐపీఎల్ 18వ సీజన్‌లో పెను సంచలనం నమోదైంది. మంగళవారం జైపూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ చిచ్చర పిడుగు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 35 బంతుల్లోనే సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. తద్వారా ఐపీఎల్లో అత్యంత వేగంగా శతకం సాధించిన రెండో ఆటగాడిగా, టీ20ల్లో సెంచరీ మార్క్ అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగానూ రికార్డులకెక్కాడు. ఫలితంగా రాజస్థాన్ 8 వికెట్ల తేడాతో గుజరాత్‌పై ఘన విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. కెప్టెన్ గిల్ (84), బట్లర్ (50) రాణించడంతో భారీ స్కోరు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో తీక్షణ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో రాజస్థాన్ 15.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. సూర్యవంశీ (38 బంతుల్లో 101బీ 7 ఫోర్లు, 11 సిక్సర్లు), జైశ్వాల్ (70 నాటౌట్) విధ్వంసంతో రాజస్థాన్ సునాయాసంగా గెలుపొందింది. సెంచరీతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకున్నాడు. నేడు జరగనున్న మ్యాచ్‌లో ఢిల్లీతో కోల్‌కతా నైట్‌రైడర్స్ తలపడనుంది. ఇక సూర్యవంశీ సెంచరీ బాదిన క్షణాన రాజస్థాన్ జట్టు హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ వీల్‌చైర్ నుంచి పైకి లేచి కేరింతలు కొట్టడం విశేషం. వైభవ్‌ను వేలంలో రాజస్థాన్ దక్కించుకోవడం వెనుక రాహుల్ ద్రవిడ్‌దే కీలకపాత్ర. వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ 1.10 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

స్టాట్స్:

2- ఐపీఎల్లో తక్కువ బంతుల్లో సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ (35 బంతుల్లో) రికార్డు. తొలి స్థానంలో ఉన్న క్రిస్ గేల్ (30 బంతుల్లో) రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది.

1- టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ (14 ఏళ్ల 32 రోజులు) చరిత్ర. గతంలో విజయ్ జోల్ (18 ఏళ్ల 118 రోజులు) పేరిట ఈ రికార్డు ఉంది.

# అరుదైన ఘనత ముంగిట ధోనీ..



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శుక్రవారం మ్యాచ్ అటు ఎస్‌ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది

సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609